విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 14, ఆగష్టు-2024 4 పేజీలు

వృత్తి ధర్మం కాపాడిన డాక్టర్ పులి వంశీ

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం : మండలం సమీరపాలెం గ్రామంలో తేదీ 13 మంగళవారం కమ్మ. వెంకట నరసింహకు చెందిన ఒక చూడిగేదే నెలలు నిండి నప్పటికీ ఈనక పోవడంతో పోకురు పశు వైద్యాధికారి డాక్టర్ పులి వంశీనీ ఫోన్‌లో సంప్రదించారు. గేదె ను పరీక్షించగా దూడ తల పక్కకు తిరిగింది. ముందు కాళ్ళు గిట్టల వద్ద మడత పడి ఉండడంతో ఈన లేక పోయిందని నిర్ధారించారు.తదుపరి దూడ పొజిషన్ ను సరిచేసి గంటకు పైగా శ్రమించి పెయ్య దూడను డెలివరీ చేశారు .ప్రస్తుతం గేదె - దూడ ఆరోగ్యంగా ఉన్నాయి . ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు కిరణ్, తిరున్, చౌడయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 15నుండి రెవిన్యూ సదస్సులు-జిల్లా కలెక్టర్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: రెవెన్యూ, భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లాలో రెవెన్యూ సదస్సులనునిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో రెవెన్యూ సదస్సు నిర్వహణ,రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గృహ నిర్మాణాల్లో పురోగతి,ఉపాధిహామీ పనుల వేగవంతం,గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు,కౌలురైతులకు సిసిఆర్‌సి కార్డుల పంపిణీ,ఎటువంటి ఆధారాలు లేని ఎస్టీలకు బర్త్‌సర్టిఫికెట్లు, ఆధార్ కార్డుల మంజూరు, సీజనల్ వ్యాధులనివారణమొదలైనఅంశాలపై సబ్‌కలెక్టరు,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈనెల15వ తేదీ నుంచిరాష్ట్ర ప్రభుత్వంరెవెన్యూ సదస్సులను లాంఛనంగా ప్రారంభించనుందన్నారు. 16వతేదీ నుంచి జిల్లాలో నిర్వహించనున్నరెవెన్యూ సదస్సులపై గ్రామాల్లో అందరికీ తెలిసేలా టాంటాం, పత్రికా ప్రకటనలు ఇచ్చి ముమ్మరంగా ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గ్రామాల్లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఈనెల 16 నుంచి వచ్చే సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సంబంధించి జిల్లాలో షెడ్యూలు తయారుచేసి విస్తృత ప్రచారం చేయాలన్నారు.రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్‌సర్టిఫికెట్ల మంజూరు,మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ఎటువంటి కారణాలు లేకుండా అప్లికేషన్లుతిరస్కరణచేయవద్దన్నారు. అర్జీలు రీఓపెన్‌కాకుండా నిర్దిష్టగడువులోగా పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో వైద్యారోగ్యశాఖ అధికారులు సూచించిన ప్రదేశాల్లో చెత్తా చెదారాన్ని తొలగించి వెక్టార్ కంట్రోల్ హైజనిక్‌యాప్‌లో నమోదు చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ఎంపిడివోలు, ఈవోపిఆర్‌డిలు, పంచాయతీకార్యదర్శులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. గ్రామాల్లోని డ్రైన్లలో పూడికతీత తీసి పిఆర్-1 యాప్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రపరచడం, జంగిల్‌క్లియరెన్స్ చెత్త సేకరణ కార్యక్రమాల పట్ల నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాల్లో కౌలురైతులకు సిసిఆర్‌సి కార్డులను విరివిగా అందించాలన్నారు. ఈపంట నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయాధికారులు ఈమేరకు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వున్నఎస్టీలకు బర్త్

2

పర్యవేక్షణ లేకుండానే ఆఫ్రాన్ కాంక్రీట్ పనులు.?

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల ప్రాజెక్టులో జరుగుతున్న ఆప్రాన్ పనులు మంగళవారం సాయంత్రం 6:47కు అధికారులు పర్యవేక్షణ లేకుండానే గుత్తేదారులు కాంక్రీట్ పనులు మొదలుపెట్టారు. త్వరగా పనులు చేయాలని ఉద్దేశంతో వేగవంతంగా చేయాలని గుత్తేదారులు చూస్తున్నారు. కాంక్రీట్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా కాంక్రీట్ పనులు చేపట్టడం గమనార్హం. పనులు పర్యవేక్షించేందుకు కనీసం ప్రాజెక్టు సిబ్బంది అయినా లేకుండా కాంక్రీట్ పనులు చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు కాంక్రీట్ పనులు జరిగేటప్పుడు పర్యవేక్షించే బాధ్యత తీసుకోకపోగా, సిబ్బంది లేకుండా హడావుడిగా చూపించే పనిలో నాణ్యత లోపించి ఎలాంటి పరిణామాలకు తావిస్తుందోనని స్థానికులు అనుమానాలు వ్యక్తపరుస్తూ, ఇప్పటికైనా అధికారులు స్పందించి అఫ్రన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు మండల ప్రజలు కోరుతున్నారు.

పార్టీలకతీతంగాగ్రామీణాభివృద్ధి- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

విశాలాంధ్ర-విడవలూరు:పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే ప్రశాంత్ అభివృద్ధి కొరకు పార్టీలు కచ్చితంగా కృషి చేస్తానని పౌరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తెలిపారు.మంగళవారం విడవలూరు మండలం సర్వసభ్య సమావేశంలో ఎంపిపి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు చొరవ తీసుకుని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అన్నారు కొన్ని పంచాయతీల్లో తాగునీరు వస్తది లేదని అలాగే కొన్ని గ్రామాలను స్మశానాలు లేవని వీటన్నిటిపై పంచాయతీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కలిశానన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కలిశారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దసల వారిగా నెరవేరుస్తారని ఆమె తెలిపారు గ్రామాల్లో మౌలిక వసతులు కొరకు ఏ పార్టీ వారైనా నా దగ్గరకు వచ్చి పనులు చేయించుకోవచ్చని అని అన్నారు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు అలాగే జడ్పీ హైస్కూలు హెడ్మాస్టర్ రమేష్ విద్యా కమిటీ చైర్మన్ కుడుముల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చేతుల మీదగా బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు తాసిల్దారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భావం పెంపొందేలా జెండాతో పాటు మహనీయుల ఫోటోగ్యాలరీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 100 అడుగుల ఎత్తులో కావలి పట్టణంలో నెలకొల్పబోతున్న జాతీయ జెండా వైపు కావలి నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్రప్రజలు ఆత్రుతగాఎదురు చూస్తున్నారుకావలి పట్టణంలో 100అడుగుల ఎత్తులోజాతీయ జెండా స్థూపాన్ని కావలిఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నెలకొల్పుతున్నారు ఆగష్టు 15వ తేదిన ఈజెండాను ఆవిష్కరించునున్నారు. ఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డిపర్యవేక్షణలో స్వీయ నిధులతో పనులు జరుగుతున్నాయి. కావలిపట్టణానికి ఒకగుర్తింపు తీసుకురావడానికి,విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందేలా ఈస్థూపాన్ని నిర్మిస్తున్నారు. ప్రతిఒక్కరూ ఈప్రదేశాన్ని సందర్శించేలా ఐలవ్ కావలి అంటూ సెల్ఫీ పాయింట్ ఏర్పాటుచేశారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, జాతిపితమహాత్మా గాంధీ, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, జిల్లాకు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు,గాన గంధర్వుడు ఎస్పి బాల సుబ్రహ్మణ్యం, జాతీయగీతం రచయిత రవీంద్ర నాథ్ ఠాగూర్, మాతెలుగుతల్లి గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి, వందేమాతరం గీతం రచయిత బకిమ్ చంద్ర చటర్జీ, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, మొదటి తెలుగు ప్రధాని పీవి నరసింహారావు, భారతీయ సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతి రావు పూలే, ప్రముఖ సంఘ సేవకురాలు మథర్ థెరిస్సా, ఆంధ్ర రాష్ట్రం కోసం కృషి చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు, భారత దేశ నాల్గవ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మాజీ రాష్ట్రపతి నీలం సంజీవ రెడ్డి ఫోటోలతో పాటు, కావలి అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడిన 1955 నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు బత్తినరామకృష్ణారెడ్డి,ఎల్లంపల్లి పెంచలయ్య,జిసుబ్బులునాయుడు,గొట్టిపాటికొండపనాయుడు, కలికి యానాది రెడ్డి, పాతళ్లపల్లి వెంగలరావు, వంటేరు వేణు గోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావు,రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి,దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఫోటోలను, కావలి ప్రముఖులైనప్రముఖవిద్యావేత్త డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి, కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ సినీ నటులు రాజనాల కాలేశ్వరరావు,తదితరఫొటోలతోగ్యాలరీఏర్పాటుచేశారు.జాతీయ జెండాఏర్పాటుచేసే ప్రదేశంలోమంత్రినారాలోకేష్ గతటీడీపీ ప్రభుత్వహయాంలో అమృత్పథకంపైలాన్నాపించగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో దానిని రాత్రికి రాత్రి ధ్వంసం చేయడం జరిగింది కూల్చిన చోటనేనిర్మించాలనేఉద్దేశ్యంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ జాతీయ జెండా స్థూపాన్ని నిర్మించాడానికిపూనుకున్నారు. వాటర్ ఫాల్, కలర్ ఫుల్ లైటింగ్, సిట్టింగ్ పాయింట్ లతోకావలికి ఒకఐకానిక్ప్లేస్గానిలవబోతుండటంతో కావలి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

15నుండి రెవిన్యూ సదస్సులు-జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులను ఇప్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎంపిడివోలకు ట్రైబెల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు ద్వారా ఆధార్ కార్డులేని ఎస్టీల జాబితాలు పంపినట్లు చెప్పారు. ఈమేరకు నాన్ అవైలబుల్‌సర్టిఫికెటు, అఫిడవిట్‌తయారుచేసి దరఖాస్తు చేయించాలని, దీని వల్ల ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంది, ఆ కుటుంబాలు ఆనందంగా వుంటాయని చెప్పారు. ఇలాంటి మంచిపని చేస్తే మన పేరు జీవితాంతం వారు గుర్తుపెట్టుకుంటారన్నారు. ఈ విషయమై ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఆర్డీవోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గృహనిర్మాణాలకు సంబంధించి ఆప్షన్-1,2లబ్ధిదారులకుబిల్లులు కూడా ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని, వెంటనే ఈ కేటగిరి ఇళ్ల నిర్మాణాల్లో స్టేజ్ కన్వర్షన్ ప్రోగ్రెస్ చూపించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులువెంటనే వస్తున్నాయని, ఉపాధిహామీ పథకం ద్వారా కూడా 90రోజుల పనిదినాలు ఉపయోగించుకుని ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చనే విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలుచేపట్టాలనిసూచించారు. జిల్లాలో ప్రతి రోజూ లక్ష పనిదినాలులక్ష్యంగా ఉపాధిహామీపనిదినాలనుబాగా పెంచాలని, గ్రామాల్లో పనులు గుర్తించి ముమ్మరంగాపనులుచేపట్టాలన్నారు. ఎపివో, ఫీల్డ్‌అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లుక్షేత్రస్థాయిలో పనిచేసి ఉపాధిపనిదినాలు పెంచేలాచర్యలుచేపట్టాలన్నారు.అన్ని పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. 250పైగా పాఠశాలల్లో ఆర్వో వాటర్ ప్లాంటు రిపేర్లకు గురైవున్నాయన్నారు. వీటిని వెంటనే రిపేర్లు చేయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు.నాడు నేడు పనుల్లో భాగంగా మంజూరైవున్ననగదును ఖర్చుచేయాలన్నారు. ఫేస్ రికగ్నేషన్ యాప్ ద్వారా ఉపాధ్యాయుల అటెండెన్స్ పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. చాలామంది టీచర్లు పాఠశాల సమాయానికంటే ఆలస్యం రావడం, పాఠశాల సమయం ముగియకముందే వెళ్లిపోవడం ఈ యాప్‌లో గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగేప్రతిసోమవారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు నిర్వహించే వీడియోకాన్ఫరెన్స్‌అధికారులందరూ తప్పనిసరిగాఆయా మండలాలనుంచి హాజరుకావాలని, ఎవరైనాగైర్హాజరైతేఉపేక్షించేదిలేదనికలెక్టర్‌హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్యతేజ, డిఆర్వో లవన్న, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, జడ్పి సిఇవో కన్నమనాయుడు, డ్వామా పిడి శ్రీనివాసులు, డిఎంఅండ్‌హెచ్‌వోపెంచలయ్య, డిఇవో రామారావు, సమగ్రశిక్ష ఎపిసి ఉషారాణి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, హౌసింగ్ పిడి దయాకర్, ఐటిడిఎ పివో పరిమళ, తదితరులు పాల్గొన్నారు.

సత్యవోలు సర్పంచ్ అడుగులకు మడుగులు ఒత్తుతున్న వీఆర్వో

సత్యవోలు పంచాయతీకి చెందిన గద్దె రామకృష్ణ ఆరోపణ

విశాలాంధ్ర-కొండాపురం : సత్యవోలు పంచాయతీకి చెందిన గద్దె రామకృష్ణ మాట్లాడుతూ, సత్యవోలు ప్రస్తుత వి.ఆర్.ఓ పోలయ్య ని గత వైసీపీ ప్రభుత్వంలో తమ కమ్యూనిటీ వారే కావడం వలన ఏరి కోరి రాజకీయ పలుకుబడి ఉపయోగించి వైసీపీ పార్టీ కి చెందిన ప్రస్తుత సర్పంచ్ పరుచూరి మాల్యాద్రి సచివాలయం లో వి.ఆర్.ఓ గా నియమించుకున్నారన్నారు. వి.ఆర్.ఓ పోలయ్య మొదట్నుంచి సర్పంచ్ కి తొత్తుగా వ్యవహరిస్తూ సర్పంచ్ చెప్పిందే వేదంగా విధులు నిర్వహిస్తూ పంచాయతీ ప్రజలను తెలుగుదేశం సానుభూతి పరులకు పని చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. సర్పంచ్ ప్రోద్భలంతో వి.ఆర్.ఓ పోలయ్య సత్యవోలు లోని పలు రెవిన్యూ రికార్డులను తారుమారు చేశారనే అభియోగాలతో పాటు ఇటీవల లింగనపాలెం అడవిలోని భూమిని అన్యులేవరికో పట్టాలకిచ్చి వారికి ధారాదత్తం చేయడం ద్వారా వారినుంచి భారీగా లబ్ది పొందినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. త్వరలోనే ఇదే విషయమై పంచాయతీ వాసులు తహసీల్దార్ కి ఫిర్యాదు ఇవ్వనున్నారని తెలియజేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో రెండు సంవత్సరాల క్రితం ఇదే సర్పంచ్ సత్యవోలు లో గత 30 సంవత్సరాలనుండి (1992 నుంచి) మా అనుభవంలోనున్న ఒక్క ఎకరా వ్యవసాయ పట్టా భూమిలో కొంత భాగాన్ని, అలాగే మా పట్టా భూమిని ఆనుకుని మరియు ఆర్.అండ్.బి రోడ్డు మార్జిన్ కి మధ్యలో మొదట్నుంచి (1992 నుంచి) మా సాగులోనే ఉన్న పోరంబోకు భూమిని అక్రమంగా అన్యాయంగా అధికార మదంతో దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్కడ అక్రమ కట్టడం (సిమెంట్ రాళ్ల ఫ్యాక్టరీ) కట్టే ప్రయత్నం చెయ్యబోగా తాము అడ్డుకుని ఇదే వి.ఆర్.ఓ పోలయ్య కి ఫిర్యాదు చేయగా తాను అప్పట్లో కూడా సర్పంచ్ కి తొత్తుగా వ్యవహరించి ఏమాత్రం పట్టించుకోకపోతే తాము అప్పటి మండల తహసీల్దార్ కి ఫిర్యాదు చేశామని అయినా అధికారం మరియు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి అప్పటి తహసీల్దార్ కూడా మాకు న్యాయం చేయకపోయేసరికి తాము హైకోర్టు ఆర్డర్ కంటెంప్ట్ కేసు ల ద్వారా వి.ఆర్.ఓ పోలయ్య సహకారంతో సర్పంచ్ మాల్యాద్రి యొక్క అప్పటి ఆ భూ ఆక్రమణలను అడ్డుకున్నామన్నారు. ఆ కక్షతో, ఇటీవల తామేదో ఇప్పుడు కొత్తగా సత్యవోలు కి వచ్చి మా వ్యవసాయ పట్టా భూమికి ఆనుకుని రోడ్డు మార్జిన్ వరకు గల పోరంబోకు భూమిని ఆక్రమించుకున్నట్లు స్పందన కార్యక్రమంలో అర్జీ ఇవ్వగా, పై అధికారులకు నివేదించవలసిన నిజానిజాలను దాచిపెట్టి వైసీపీ సర్పంచ్ మాల్యాద్రి తో కుమ్మక్కై అతనికి తొత్తుగా వ్యవహరిస్తూ తహసీల్దార్ కి పై అధికారులకు అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను నివేదించకుండా తప్పుడు నివేదికలను తయారు చేసి సమర్పించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఎవరి వ్యవసాయ భూమికి ఎదురుగా ఉన్న కొద్దిపాటి పోరంబోకు భూమిని వారే సాగుచేసుకోవడం చాలా సర్వసాధార ణమైన విషయమని అందరికీ తెలిసిన విషయ మేనని, అలాగే సత్యవోలు లోని మా ఒక్క ఎకరా వ్యవసాయ పట్టా భూమిని ఆనుకుని రోడ్డు మార్జిన్ కి పక్కన గల పోరంబోకు భూమిని తాము అదే లైన్ లో లేదా సర్వే నెంబర్ లో అందరి మాదిరిగానే మొదటినుంచి సాగు చేసుకుంటున్నామని, అదే వరుసలో రోడ్డు మార్జిన్ ని ఆనుకుని చాలా మంది నివాస స్థలాలువ్యాపార సముదాయాలు నిర్మించుకుని ఉన్నారన్నారు. భవిష్యత్ లో రోడ్డు విస్తరణ లాంటివి వచ్చినప్పుడు అందరిలాగే తాము కూడా తమ పట్టాని ఆనుకుని మేము సాగు చేసుకుంటున్న పోరంబోకు భూమిని ప్రభుత్వానికి అవసరం అయినమేర తప్పకుండా ఇస్తామన్నారు. ఇదే విషయాన్ని అక్కడి వాస్తవ పరిస్థితులను తాము త్వరలోనే తహసీల్దార్ ని కలిసి వివరణ ఇస్తామని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పృద్వి చంద్ర మృతదేహానికి ఎమ్మెల్యే ఇంటూరి నివాళి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :మంగళవారం రాత్రి బొంతవారిపాలెం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో‌..కందుకూరు పట్టణం కోటారెడ్డి నగర్ కు చెందిన ఐటి ఉద్యోగి ముల్లూరి పృద్వీచంద్ర (27 సం) మృతి చెందారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , మంగళవారం సాయంత్రం పృథ్వీచంద్ర మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పలువురు నాయకులు ఆయన వెంట ఉన్నారు.

శాంతి భద్రతల పటిష్టతకు కృషి :పట్టణ సీఐ. కె. వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలో పటిష్టమైన శాంతిభద్రతలకు కృషి చేస్తానని సీఐ కె. వెంకటేశ్వరరావు మంగళవారం విశాలాంధ్ర కు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో గంజాయి రహిత వాతావరణాన్ని కల్పించడానికి కృషి చేస్తామన్నారు. పట్టణ శివారులలో మద్యం సేవించడం నేరమని, అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పట్నంలో ఏర్పాటు చేసి ఉన్న సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో మరమత్తులు చేయించడం జరుగుతుందని ఆయన వివరించారు. ట్రాఫిక్ సమస్యపై కూడా దృష్టి సారిస్తామన్నారు.

వాయిదాపడిన ఎస్ఎంసి ఎన్నికలు 17 న నిర్వహణ- ఎంఈఓ1

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలంలోని ఈనెల 8వ తేదీన రేవూరు బిని పాఠశాల పాత దేవరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎంసి ఎన్నికలు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఆగస్టు 17వ తేదీన వాయిదా పడిన పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు జరుగుతాయని ఎంఈఓ 1 జానకిరామ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా 150 అడుగుల జాతీ య జెండాతో ఊరేగింపు -జెమ్స్

విశాలాంధ్ర-రాపూరు: ఆగస్టు 15 వ తేది జరగబోయే స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు సందర్భంగా ఆగస్టు 14 వతేది బుధవారం జెమ్స్ పాఠ శాల విద్యార్ధిని విద్యార్థులతో 150 అడుగుల భారీ జాతీయ జెండా భారతీయ త్రివర్ణ పతాకాన్ని రాపూ రు పురవీధుల్లో ఆనందోత్సవాల మధ్య ర్యాలీ నిర్వహించడం జరుగు తుందని జెమ్స్ పాఠశాల కరస్పాం డెంట్ బులగాకుల మనీంద్ర రెడ్డి తెలియజేసారు.

ఆకట్టుకున్న స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : భారత ప్రభుత్వ సూచనల మేరకు లీడ్ బ్యాంక్ కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో డీకే డబ్ల్యూ కళాశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ కు విశేష స్పందన లభించింది. ఈనెల 15వ తేదీ వరకు భారతదేశ విభజన భయానక దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని %ణఖఔ% కళాశాలలో అప్పటి భారతీయులు పడిన కష్టాలు, ప్రాణనష్టాలను స్మరించుకుంటూ ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు ఎగ్జిబిషన్ కు అధిక సంఖ్యలో విద్యార్థులు, సందర్శకులు విచ్చేసి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుల జీవిత గాధలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అటవీశాఖాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐకమత్యంతో కూడిన భారతావనిని చూడడానికి ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ప్రిన్సిపల్ గిరి, డికెడబ్ల్యు కళాశాల సిబ్బంది, కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎ నాగరాజు హాజరై కార్యక్రమ ప్రాముఖ్యతను సందర్శకులకు తెలియజేశారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి : బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని సంతపేట మోడల్ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ,రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి సంతపేట మండల అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో మోడల్ హైస్కూల్‌లో ఆజాదిక అమృత్ మహోత్సవం వేడుకల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా యాత్రను 500 మంది విద్యార్థులతోస్కూలునుండి సంతపేటములుముడి బస్టాండు,గుప్తా పార్కు నారాయణ రావుపేట పరిసరాల్లో యాత్రను దేశభక్తి పరవశంతో ప్రతి ఇంటి పై జెండా ప్రతి పౌరుడుచేతిలో జెండాతోవందేమాతరంఅనే నినాదాలతోకొనసాగింది. సుశిక్షితులైన ఉపాధ్యాయులు క్రమశిక్షణ కలిగిన విద్యార్థులు బిజెపి కార్యకర్తలు హర్ ఘర్ తిరంగా యాత్రను జయప్రదం చేశారు.ఈ కార్యక్రమంలో చిలకా ప్రవీణ్ కుమార్, కరణం సుభాషిని, గంటా విజయశ్రీ,చెంచులు రెడ్డి, చంద్రశేఖర్, పద్మావతి. సుజాత పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి

-నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. మౌనికతో పాటు ప్రొఫెషనల్ వింగ్స్ నాయకులు మందలపు నాగేశ్వరరావు, ఇంకా పలువురు తాడేపల్లిలో లోకేష్ ను కలిశారు. కందుకూరు నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతమని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ ప్రాంత యువత ఎదురుచూస్తోందని చెప్పారు. వారి ఆశయాలకు అనుగుణంగా, కందుకూరు ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేసి, వివిధ అంశాలలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని లోకేష్ కు విన్నవించారు. కాగా తాము చెప్పిన అంశాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారని మౌనిక తెలిపారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు సహాయ సహకారాలు అందించి, నియోజకవర్గ అభివృద్ధికి అండదండలు అందించాలని కోరినట్లు ఆమె చెప్పారు.

ఓపెన్ స్కూల్‌పై అవగాహన

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానం పై పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు, మహిళా సంరక్షకులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఓపెన్ స్కూల్‌లో చేరదగిన వారు ఎవరు, ఏ తరగతుల్లో చేరాల్సి ఉంటుందనే విషయాల పైన వారికి ఎంపీడీవో ప్రత్యూష, మండల విద్యాశాఖ అధికారి మధుసూదన్ లు అవగాహన కల్పించారు. అలాగే పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతులలో ఈ ఓపెన్ స్కూల్ లో చేరవచ్చు అని తెలిపారు. అలాగే ఆయా తరగతుల్లో చేరే వారికి ఏఏ వయసు వారు చేరాల్సి ఉంటుంది అన్న విషయాలను కూడా వారికి తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు దూరవిద్య పీఠం సమన్వయకర్త నాగేంద్ర , ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు. అడ్మిషన్లు కావలసినవారు ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సంప్రదించాలని వారు తెలిపారు. సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు కరపత్రాలు పంపిణీ చేశారు.

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నషా ముక్తి భారత్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు నేడు మాదక ద్రవ్యాల వినియోగం యొక్క ప్రమాదాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించే నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమా జంలో మాదక ద్రవ్యాల వినియోగం పెరగడం ప్రమాదకరమని తెలియజేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఇతర అనేక అవ లక్షణాలు అలవాటయి కుటుంబాలు విచ్ఛిన్నమవు తున్నాయని తెలియజేశారు. ముఖ్యంగా యువతీ యువకులు మరియు విద్యార్థిని విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, ఎవరైనా వాటికి అలవాటు పడితే వారిని సరైన మార్గంలో పెట్టడానికి కృషి చేయాలని విద్యార్థిని విద్యార్థులని కోరారు. అనంతరం నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ విద్యార్థిని విద్యార్థుల చేత చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి రామాంజనేయులు, డాక్టర్ పి రాజగోపాల్, కే నరేష్ రాజా, కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరణకేంద్రంలో భోజనాలు పంపిణీ

విశాలాంధ్ర- బిట్రగుంట: విశ్వనాథ రావుపంచాయితీకిచెందిన సురేష్ కల్యాణి దంపతులువారి తల్లి ఆరవ వవర్ధంతిసందర్భంగామంగళవారం ముంగమూరు క్రాస్ రోడ్డులోని ఆదరణ కేంద్రంలోని రోగులకు భోజనాలు, పండ్లు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రండైరెక్టర్ సింహాద్రిరావు బియం ఆర్ యువసేనఅధ్యక్షులు సమీవుల్లా , సురేష్ కుటుంబసభ్యులైన జోషి, డబ్బేరుశ్రీధర్ రావు , తదితరులు పాల్గొన్నారు.

విఎస్‌యూలోయాంటీర్యాగింగ్ దినోత్సవం

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: కాకుటూరులోనివిక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో యాంటీ ర్యాగింగ్ దినోత్సవం యుజిసి సూచనల మేరకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ విజయభాస్కర్ రావు ర్యాగింగ్ చట్ట వ్యతిరేక చర్యగా ఉన్నందున విద్యార్థులు దాని నుండి దూరంగాఉండాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ నియంత్రణకు యాంటీ ర్యాగింగ్ కమిటీ, యాంటీ ర్యాగింగ్స్ స్క్వాడ్ నిరంతరం పనిచేస్తున్నాయన్నారు.సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో సఖ్యతతో మెలగాలి. వారితో సానుకూల భావన కలిగి ఉండాలి మరియు వారి అభివృద్ధికిసహకరించాలి. ర్యాగింగ్నివారణలో పాల్గొనడం ప్రతివిద్యార్థి సిబ్బందికి ఒక బాధ్యత. శాంతి, భద్రత సామరస్య వాతావరణం ఏర్పాటుకుఅందరూ కలిసి పనిచేయాలనిఅన్నారు. విద్యార్థులువిశ్వవిద్యాలయంలో సీటు పొందడం ఒక పెద్ద అదృష్టంగా భావించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఉపకులపతి తెలిపారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ ర్యాగింగ్‌కు గురికావడం గమనిస్తే లేదా స్వయంగా భాధితుడైతే, వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా విద్యాసంస్థ యాజమాన్యానికి సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అనంతరం కార్యక్రమంలో నషా ముక్త్ భారత్, డ్రగ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ లో భాగంగా జాతీయ సేవాపథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బివెంకట సుబ్బారెడ్డి మాదక ద్రవ్యాల వైపు వెళ్లకుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, హనుమారెడ్డి, డిప్యూటీ వార్డెన్స్ డాక్టర్ మణికంఠ, డాక్టర్ త్రివేణి,డాక్టర్ శ్రీకన్యరావు, చీఫ్ వార్డెన్ ఆచార్య సుజా ఎస్. నాయక్ వివిధ విభాగాల హెచ్వోడీలు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

బోగోలుఎంపీడీవోగా బాధ్యతలుచేపట్టిన సుబ్బారావు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏవి సుబ్బారావు మంగళవారం బాధ్యతలు చేపట్టాడు ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా బోగోలు నుండి ప్రకాశం జిల్లా కనిగిరి కి వెళ్లిన ఆయన తిరిగి మరల బోగోలు ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టాడు. మండలంలోని స్థితిగతుల పట్ల అవగాహన ఉన్నప్పటికీ నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వ విధి విధానాలను అనుసరించి ప్రజాప్రతినిధులను ప్రజలను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తిస్తామని సుబ్బారావు తెలిపాడు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.

అయ్యప్ప దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రత మహోత్సవం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరులో వెలసిన మహావిష్ణువు అయ్యప్ప దేవాలయం లో శ్రావణ మాసం సందర్భంగా ఈ నెల 30 తే ది నాల్గవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత మహోత్సవం, ప్రత్యేకపూజలు,అన్న దాన కార్యక్రమాలు అత్యంత వేభ వంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటి సభ్యులు తెలియజేసారు. ఈనెల 30వ తేది శుక్ర వారం ఉదయం అబిషేకాలు, ఉదయం 9 గం నుండి 12.30 గంలవరకు వరలక్ష్మి వ్రత పూజ వేద పండితులచే వ్రతం విశిష్టతను పూజలు చేస్తు భక్తులకు వివరించి వ్రతం చెసి నందువలన కలిగే దైవ సంకల్పాలు గురించి వివరిస్తారు.తదనంతరం అన్ని వితరణ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుంది.ఆడవారు చెసె వ్రతం,వ్రతం లో పాల్గొన దలచిన వారు రూ616లు కట్టవలయును. వారికి వెండి కాసు,శ్రీ మహాలక్ష్మీ తో కూడిన (ఫోటో) స్టాండ్,పసుపు, కుంకమ,పసుపుతాడు పూజా సామాగ్రి దెవాలయం వారె అందిస్తారు. ముఖ్యగమనిక- వ్రతంలో పాల్గొనే వారు టెంకాయ, కర్పూరం, కడ్డీలు తీసుకోని రావలయునని ఆలయ కమిటి తెలియజెసారు. సంప్రదిం చాలసిన ఫోన్ నెంబర్లు 9704 958575, 9177559789, 9912150744, 19440976262.

చిరస్మరణీయుడు పైడిమర్రి

విశాలాంధ్ర -అనంతసాగరం : 'భారతదేశం నా మాతృభూమి' అనే ప్రతిజ్ఞను అన్ని విద్యాలయాల్లో ప్రతిరోజూవిద్యార్థులు ప్రార్థన సమయంలో వల్లవించే ప్రతిజ్ఞను రాసిన పైడిమర్రి వెంకటసుబ్బారావు మన ఆంధ్రుడు కావడం మనకెంతో గర్వకారణం అని అనంతసాగరం గ్రంథ భాండాగారి డి నారాయణరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయంలో పైడిమర్రి 36వ వర్ధంతి సందర్భంగా గ్రంథ భాండాగారి నారాయణ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆయన జీవిత విశేషాలను వివరిస్తూ నల్గొండ జిల్లా అన్నేపర్తి గ్రామంలో జన్మించారని, విద్యాభ్యాసమంతా అక్కడే పూర్తి చేశారని, సుబ్బారావు హిందీ ఇంగ్లీష్ అరబిక్ భాషల్లో నిష్ణాతులని కొనియాడారు. నేటికీ ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించే జాతీయ పండుగలైన స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం గాంధీ జయంతి, బాలల దినోత్సవం తదితర కార్యక్రమాలలో ప్రతిజ్ఞ చేస్తూ ఉండడం ఆనవాయితీగా ఉందనీ తెలిపారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శైలంద్ర

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 14వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో ప్రత్యూష తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో ఆయా పంచాయతీల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖల పరంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు.ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

16 నుంచి రెవిన్యూ గ్రామ సభలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలోని రెవెన్యూ భూ సమస్యలు పరిష్కారానికి ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 11 వరకు గ్రామ సభలు జరుగునని స్థానిక తాసిల్దార్ ఎం సుభద్ర మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొని ఉన్న భూ ఆక్రమణలు నిషేధిత సర్వే నెంబర్లు మార్పు భూముల సమస్యలు రీ సర్వేకు సంబంధించిన భూ సమస్యలు వారసత్వ పేర్లు నమోదు సరిహద్దు సమస్యలు భూ విస్తరణలో తేడాలు ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర మండలంలోని అన్ని గ్రామాల్లో రెవిన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

రాపూరులో పారిశుద్ధ్య పనులు జెసిబితో వేగవంతం

13

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యం, డ్రైనేజ్ పనులను వెగవంతం చేసినట్లు పంచాయతీ విస్తరణాకారి,మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. రాపూరు ప ట్టణంలో బాలుర ప్రభుత్వం ఉన్నత పాఠశాల వద్ద గుంటగా ఏర్పడి నీళ్ళు నిల్వ వుండడంతో,సైడ్ కాలువ తీతపనులు, చెత్త వెసె తోట్లలలోని చెత్తను,మురికి కాలువలో పూడికల ను పోదలకూరు పంచయతీకి సం బందించిన మిని జెసిబి తో పారిశుద్ధ్యచెపిస్తున్నారు.అరుంధతీయ వాడ కోయ్యల మిల్లు నుండి సిద్దయ్య సెంటర్ వరకున్న రోడ్డు ఇరుప్రక్కలా పారిశుద్ధ్యంలో రాపూరు మండల జనసేన వీరమ హిళ కస్తూరి దగ్గరుండి బాద్యతగా పారిశుద్ధ్యం పనులు చెయించారు.

భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-అనంతసాగరం : రీసర్వేలో భూ సమస్యలు జఠిలం అయి అన్నీ గ్రామాలలో ఎక్కడి కక్కడ భూ ఆక్రమణలు పెరిగిపోయినందున అనంతసాగరం మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరుగునున్నట్లు స్థానిక మండలం తహసిల్దార్ కే.వీర వసంతరావు మంగళవారం తెలిపారు. స్థానిక మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రీ సర్వేలో చోటు చేసుకున్న తప్పులను,22(ఏ) భూములలో మార్పులు చేర్పులలో దొర్లిన తప్పులను,భూముల రికార్డుల తారుమారు, అన్నిటికి మించి భూ కబ్జాల నేపథ్యంలో ప్రజల ఆస్తుల పరిరక్షణలో భాగంగా ఆగస్టు 16వ తేదీ నుండి గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి భూ రికార్డులను ప్రక్షాళన చేస్తామన్నారు. స్థానిక మండలంలో ఆగస్టు 16వ తేదీ సోమశిల, 20వ తేదీ పడమటి ఖమ్మంపాడు, 21వ తేదీ వరికుంటపాడు, 22వ తేదీ గౌరవరం, 23వ తేదీన మంగుపల్లి, 27వ తేదీన బొమ్మ వరం, 28వ తేదీ చాపురాళ్లపల్లి, 29వ తేదీన అనంతసాగరం-1 30వ తేదీన అనంతసాగరం-2 సెప్టెంబర్ 3 వతేదీ దేవరాయపల్లి బిట్టు వన్, 4తేదీనదేవరాయపల్లి బిట్టు 2, 5వ తేదీ మినగల్లు, 6వ తేదీన రేవూరు, 10వతేదీ ఉప్పలపాడు, 11వ తేదీ పాతాళపల్లి, 12వ తేదీ కామిరెడ్డిపాడు, 13వతేదీ బెడుసుపల్లె, 17 తేదీ ఇనగలూరు, 18వ తేదీ ఆమని చిరువెల్ల, 19వ తేదీ తొలిజాపురం గ్రామాలలో గ్రామ సదస్సులు జరుగుతాయని ఆయన తెలిపారు.

టిడ్కో సముదాయంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కావలి పట్టణంలోని టిడ్కో ఇళ్ల సముదాయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ప్రతి వారంటిడ్కోఇళ్ల వద్దవైద్య శిబిరంనిర్వహించాలన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాలతో డిప్యూటీ డిఎంహెచ్‌వో బ్రిజిత సహకారంతో కావలి పట్టణ టీడీపీఅధ్యక్షులు,టిడ్కోగృహ సముదాయాల ఇంచార్జిగుత్తికొండ కిషోర్ బాబు ఆధ్వర్యంలో వైకుంఠపురం పిహెచ్సి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు..అవసరమైనవారికిఉచితంగా మందులుపంపిణీచేశారు. టిడ్కో ఇళ్లవద్ద వారం వారంవైద్య శిబిరం ఏర్పాటుతో స్థానికప్రజలు ఎమ్మెల్యేకి ధన్యవాదములు తెలిపారు.

మొక్కలు నాటిన జనసేన నాయకులు

విశాలాంధ్ర -మనుబోలు:మడమనూరు హైస్కూల్లో జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలను నాటారు. హైస్కూల్లో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. సందర్భంగా హై స్కూల్‌కు ప్రహరీ గోడ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి మంజూరు చేయిస్తానని తెలిపారు. అదేవిధంగా వసతి కల్పిస్తామని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరు తల్లిదండ్రులకు చెప్పి ప్రతి ఇంట్లో మొక్కలు నాటే విధంగా ప్రణాళిక రూపు దిద్దుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో కర్మాగారాలతో పొల్యూషన్ ఎక్కువగా ఉందని కనుక మొక్కలు నాటితే పర్యావరణ రక్షించుకోవచ్చని అన్నారు. గడిచిన మూడు సంవత్సరాల్లో 10వ తరగతి ఫలితాలు అద్భుతంగా ఈ పాఠశాలలో వచ్చాయని అందుకు కృషి చేసిన హెచ్‌ఎంకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌ఎం మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం తమ పాఠశాలలో చేపట్టడం శుభ పరిణామం అన్నారు. మొక్కలు కాపాడాలని సూచించారు. జనసేన తరఫున ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆనంద్ బాబు, శ్రీనివాసులు, సాయి, సుధాకర్, సురేష్, హై స్కూల్ హెచ్‌ఎం రాధాకృష్ణ, శివశంకర్, శివరాం ప్రసాద్, మధుసూదన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి జయంతికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయండి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ఆనాటి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర ప్రతిపాదనతో 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టంగుటూరి జయంతిని స్టేట్ ఫెస్టివల్‌గా ప్రకటించారు.ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి నీతి నిజాయితీ మూర్తీ భవించిన నేత టంగుటూరి ప్రకాశం పంతులు 152వజయంతిఅధికారికంగా ఘనంగా నిర్వహించుటకు నగరపాలక సంస్థద్వారాఏర్పాటు చేయమని కమిషనర్ సూర్య తేజకి మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం పంతులు నీతినిజాయితీమూర్తీభవించిననేతఅని,2014లో రాష్ట్రప్రభుత్వం ప్రకాశం జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఆనాటి శాసన మండలి సభ్యుడు బీదరవిచంద్ర ప్రతిపాదనతో చంద్రబాబు ప్రకాశం జయంతిని రాష్ట్ర పండుగ ప్రకటించారని తెలియజేశారు. ప్రకాశం పంతులు విగ్రహం చుట్టూ ఐలాండ్ గందరగోళంగా ఉందని గతంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎన్నికల కోడ్ సందర్భంగా వేసిన గుడ్డ ముసుగును తగల బెట్టడంతో పాక్షికంగా రంగులు పోయి విగ్రహంనల్లగా తయారైందన్నారు. వెంటనేవిగ్రహానికి రంగులువేసి ఆదర్శనేతకు ఘననివాళులు అర్పించేందుకువీలుగాఏర్పాటు చేయవలసిందిగా కోరారు.విగ్రహానికి మాలలు వేసేందుకు విగ్రహంపైకివెళ్లేమెట్లునిటారుగా ఉండటంవల్ల పెద్దవాళ్లుఎక్కలేక పోతున్నారన్నారు. ఆ మెట్లను కూడా ఎక్కే దానికి వీలుగా సరి చేయమని కూడా కమిషనర్ని ఉచ్చికోరారు. ప్రకాశంపంతులు కాంస్యవిగ్రహాన్ని ప్రతిష్టిస్తామని భువనేశ్వరి ప్రసాద్ తెలిపారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా..

విశాలాంధ్ర-రాపూరు: దేశంలో యువత దేశభక్తి భావన పెంపొందించు కోవాలని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా మండ ల విద్యా శాఖ అధికారి జి.శ్రీనివాసు లు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమ నిర్వాహణకు ముందు మన జాతీయ జెండా కేవలం ప్రభుత్వ భవనాల పైన మాత్రమే ఎగురవే సేవార మని స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తీ చేసుకున్న నేపథ్యంలో ప్రధాన మంత్రి పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగర వేయాలన్నారు. ర్యా లీలు, పోటీలు,మారథాన్‌లు వంటివి జరిపి తద్వారా ప్రజలలో అవగాహన దేశభక్తి, ఐకమత్యం పెంపొం దించేలా ఈ కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతోందన్నారు. ఇంచార్జి ఈఓపిఆర్డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉందని ప్రతి ఒక్క యువత దేశ భక్తిని పెంపొందించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో లక్ష్యాలను ఏర్పరుచుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, ఎంఈఓ జిల్లాని బాష,బాలికల పాఠశాల వ్యా యామ ఉపాధ్యాయులు విజయ కుమారి,మండల పరిషత్ జూనియర్ సహాయకురాలు ఉద్యని, పంచాయతీ కార్యదర్శిలు చెంచయ్య, అనల్పా,మండల పరిషత్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాపూరు: ఎంపీపీఎస్ రాపూరు మల్లమ్మ గుంటలో మంగళవారం మధ్యాహ్న భోజనం పథకాన్ని ఎంఈఓ గుండవోలు శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాణ్య తతో కూడిన భోజనం అందిస్తున్నారని ఇదే విధంగా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని శుభ్రతతో ప్రతిరోజు అందించాలన్నారు. వపాఠశాలను ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సుందరంగా అలంకరించి ఘనంగా వేడుకలు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దొరసానమ్మ ఉపాధ్యాయులు శ్రీనివాసులు మధ్యాహ్న భోజన సిబ్బంది ఆయా పాల్గొన్నారు.

మోటార్ బైకు అదుపుతప్పి సాఫ్ట్వేర్ ఉద్యోగ మృతి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఈనెల 12 తేదీసోమవారం రాత్రి సుమారు 11: 30 గంటల ప్రాంతంలో కందుకూరులోని కోటారెడ్డి నగర్ కి చెందిన, ముల్లూరి పృథ్వి చంద్ర,27 సంవత్సరాలు, సాఫ్ట్వేర్ ఉద్యోగి, బైక్ మీద అత్తింటి వారి పాలెం పోలేరమ్మ తిరునాళ్లకు వెళుతూ ఉండగా హెరిటేజ్ డైరీ, ఐటిఐ కాలేజీ మధ్య ఉన్న మలుపు దగ్గరకు వెళ్లేసరికి ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో ఎదురు వస్తున్న వాహనాలను తప్పించబోయాడు. రోడ్డు మార్జిన్ దిగి మళ్లీ వేగంగా మెయిన్ రోడ్ లోకి ఎక్కు సమయంలో మోటారు బైకు అదుపుతప్పి పృథ్వి చంద్ర, అతని వెనక కూర్చొని ఉన్న వెంకట రాంభూపాల్ చౌదరి ఇద్దరికీ తలలకు రక్త గాయాలయ్యాయి. కాగా పృథ్వి చంద్ర తలకు తగిలిన గాయంతో మరణించాడు. పృథ్వి చంద్ర తండ్రి ముల్లూరి మల్లికార్జున్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీహెచ్ పీసేవలుఎంతోఅభినందనీయం-బద్దెపూడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :బుజబుజ నెల్లూ రులోని మండల పరి షత్ప్రాథమిక పాఠ శాలనందు మంగళ వారం ది పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతం త్రదినోత్సవాన్ని పురస్కరించుకొనివిద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 25వ డివిజన్ కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి మాట్లాడుతూ సమాజంలో పీ.హెచ్.పీ అసోసియేషన్, చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి జన్ని రమణయ్య మాట్లాడుతూ ఎందరో మహానుభావుల బలి దానం వల్ల మనకి స్వాతంత్రం లభించిందని దాని కాపాడుకోవడంమన బాధ్యత అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు పెన్సిల్స్, పెన్నులు, షాప్నర్లు, ఎరైజర్స్, పెన్సిల్ బాక్సులు, చాక్లెట్స్,బిస్కెట్స్ లనుఅంద జేశారు. ఈకార్యక్రమంలో పిహెచ్ పిగౌరవాధ్యక్షు లుజయప్రకాష్, పాఠశాల హెచ్‌ఎం శివకామేశ్వరి పిహెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్ పాల్గొన్నారు.

తాహాశిల్దారును కలసిన అక్కంపేట టిడిపి నేతలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల తాఅసిల్దార్ సిహెచ్ సుబ్బయ్యను మంగళవారం అక్కంపేట టిడిపి నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి శాలువాతో సత్కరించారు గ్రామంలోని రెవిన్యూ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కోదండ రామిరెడ్డి మైనారిటీ నాయకులు అమిర్ భాష, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై కఠినచర్యలు

కార్పొరేషన్ ఆరోగ్యశాఖఅధికారి హెచ్చరిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పర్యావరణపరిరక్షణకైకేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన నిషేధిత కాలుష్య కారక ప్రమాణాలను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో కఠినంగాఅమలు చేస్తున్నామన్నారు. అందులోభాగంగా కార్పొరేషన్కమిషనర్ ఆదేశాలమేరకు నగర వ్యాప్తంగా ప్లాస్టిక్‌ఉత్పత్తులక్రయవిక్రయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తెలియజేసారు.నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల విక్రయాలపై స్థానిక స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి, రేబాల వారి వీధి ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించి ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. వివిధ దుకాణాల నుంచి 200 వందల కేజీలనిషేధిత ప్లాస్టిక్‌ను స్వాదీనం చేసుకుని దుకాణాల నిర్వాహకులను హెచ్చరించారు.ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తులవిక్రయాలపైదాడులు నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలనుఏర్పాటుచేశామని తెలిపారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయాలపై సమీప సచివాలయంలేదా కార్పొరేషన్ లోసమాచారం అందించాలని కోరారు. కాలుష్య కారకమైనప్లాస్టిక్ వినియోగంపై ప్రజలంతాఅవగాహనపెంచుకోవాలని సూచించారు. ప్రతిఒక్క వినియోగదారుడూబాధ్యతగా వ్యవహరిస్తూ,వస్తువులను తెచ్చుకునేందుకుతమవెంట జౌళి,నార, గుడ్డ సంచులను మాత్రమేఉంచుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్లు,ఇన్స్పెక్టర్లు, సచివాలయశానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి, సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట, చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు. వింజమూరు, కొడవలూరు, దగదర్తి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332